# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 69 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 05 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4




## పులి సంచారం నిజం కాదు

- జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి

3



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల విత్ డ్రా ముగియడంతో బరిలో నిచిచే అభ్యర్థుల జాబితా ఖరారైంది. జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులకు 127 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. కొన్ని చోట్ల ప్రధాన పార్టీల నుంచి టికెట్ ఆశించి భంగపడిన అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. దీంతో ప్రధాన పార్టీలై బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు రె'బెల్స్' గుబులు పట్టుకుంది. వీరి వల్ల పార్టీకి పడాల్సిన ఓట్లు చీలిపోయి గెలుపోటములపై ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదని ఆయా పార్టీ వర్గాలు అంటున్నాయి.

*- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా, ఎడిటర్*

2

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు రెబెల్స్ గుబులు!

- వణుకుపుట్టిస్తున్న స్వతంత్ర అభ్యర్థులు
- 5, 10, 14 వ వార్డుల్లో కాంగ్రెస్‌కు..
- 15, 29లో బీఆర్ఎస్‌కు రెబెల్..
- తలలు పట్టుకుంటున్న ప్రధాన అభ్యర్థులు



## ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

3





## బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- వరంగల్ ఎంపీ కడియం కావ్య

బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కనకదుర్గ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్‌జీవో సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని ఎంపీ కావ్య జెండా ఊపి ప్రారంభించారు.

3 లో



## బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా
- పట్టణంలో పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం

3 లో



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల విత్ డ్రా ముగియడంతో బరిలో నిచిచే అభ్యర్థుల జాబితా ఖరారైంది. జనగామ మున్సిపాలిటీలో 30 వార్డులకు 127 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. కొన్ని చోట్ల ప్రధాన పార్టీల నుంచి టికెట్ ఆశించి భంగపడిన అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. దీంతో ప్రధాన పార్టీలై బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు రె'బెల్స్' గుబులు పట్టుకుంది. వీరి వల్ల పార్టీకి పడాల్సిన ఓట్లు చీలిపోయి గెలుపోటములపై ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదని ఆయా పార్టీ వర్గాలు అంటున్నాయి.

*- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా, ఎడిటర్*

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు రెబెల్స్ గుబులు!

- వణుకుపుట్టిస్తున్న స్వతంత్ర అభ్యర్థులు
- 5, 10, 14 వ వార్డుల్లో కాంగ్రెస్‌కు..
- 15, 29లో బీఆర్ఎస్‌కు రెబెల్..
- తలలు పట్టుకుంటున్న ప్రధాన అభ్యర్థులు

## ధనలక్ష్మికి మొండి'చేయి'..



పట్టణంలో జనరల్ స్థానానికి రిజ్వర్ అయిన 14వ వార్డులో రసవత్తర రాజకీయాలు నెలకొన్నాయి. ఇక్కడ సిట్టింగ్ కౌన్సిలర్ పేర్నీ స్వరూప (బీఆర్ఎస్)ను కాదని వేరే వార్డుకు చెందిన కదిరె రాశేఖర్ రెడ్డిని రంగంలో దింపారు. బీజేపీ నుంచి కోట వినోద్ కుమార్ బరిలో ఉన్నాడు. ఇక కాంగ్రెస్ నుంచి గతంలో రెండు సార్లు పోటీ చేసి ఓటమి పాలైన తిరువైపడి అండాలుకు ఈసారి కూడా బీఫాం ఇచ్చారు. మొదట ఇక్కడి నుంచి దూసరి ధనలక్ష్మికి కాంగ్రెస్ టికెట్ దాదాపు ఖారారు అయ్యిందన్న వార్తులు వచ్చాయి. కానీ చివరి నిమిషంలో హైకమాండ్ మొండి చేయి చూపింది. కాంగ్రెస్ లో ఆమెకు చుక్కెదురు కావడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. వార్డులో తాను చేసి సేవా కార్యక్రమాలు తమ సామాజిక వర్గ ఓట్లపైనే ఆమె భరోసాతో ఉన్నారు.

## రెంటికి చెడ్డ రేవడిలా..'పాండు'




ఇక పట్టణంలోని 15వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎండీ.మాజిద్, కాంగ్రెస్ అభ్యర్థిగా సిద్ధం శివకుమార్, బీజేపీ నుంచి పెద్ద శశిధర్ రంగంలో ఉన్నారు. అయితే ఇక్కడ సిట్టింగ్ కౌన్సిలర్ అయిన మారపాక పాండుకు ఈ సారి బీఆర్ఎస్ పార్టీ టికెట్ నిరాకరించింది. అయితే పాండు 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పాండు అప్పుడు బీజేపీ అభ్యర్థి నాగారపు వెంకట్ ఓటమి పాలై విషయం తెలిసిందే. తర్వాత 2020లో మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఇది విజయం సాధించాడు. తదనంతరం నాటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిగిరి రెడ్డి హయాంలో పాండు బీఆర్ఎస్‌లో చేరారు. అలా నాటి మున్సిపల్ కౌన్సిల్‌లో పాండు సొంత పార్టీ నేతలనే విమర్శించడం, కౌన్సిల్‌లో నిరసనలకు దిగడంతో పార్టీలో విమర్శలకు గురయ్యాడు. దీంతో గతంలో పోటీ చేసిన పార్టీ (కాంగ్రెస్) నుంచి.. ఇటు బీఆర్ఎస్ నుంచి టికెట్ రాక మారపాక పాండు 'రెంటికి చెడ్డ రేవడి..'లా ఇండిపెండెంట్ అభ్యర్థిగా 15వ వార్డు నుంచి బరిలో నిలిచాడు. తాను చేసిన అభివృద్ధి పనులు, తమ సామాజిక వర్గ ప్రజలు తనను తప్పకుండా గెలిపిస్తాయని ధీమాతో ఉన్నాడు.

## 5వ వార్డులో మిద్దెపాక భాస్కర్..

పట్టణంలో 5వ వార్డులో ప్రధాన పార్టీ పార్టీలైన బీఆర్ఎస్ నుంచి గజువెల్లి ప్రతాప్ బరిలో ఉండగా.. కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా ఇక్కడి సీటును సీపీఎంకు కేటాయించింది. దీంతో ఆ పార్టీ నుంచి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ పోటి చేస్తున్నారు. ఇక బీజేపీ నుంచి కాసుల నీలిమ బరిలో ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపాటుకు గురైన మిద్దెపాక భాస్కర్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసి బరిలో ఉన్నాడు. యువకుడు, వార్డు సమస్యలపై అవగాహన ఉన్న భాస్కర్ ప్రజలతో కలివిడిగా ఉంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.






## 10వ వార్డులో ఉడుగుల ఉషారాణి..

10వ వార్డులో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ నుంచి నీలం శ్రీతల, కాంగ్రెస్ నుంచి నిరటి రజిని, బీజేపీ నుంచి కంజర్ల రేణుక బరిలో ఉన్నారు. అయితే ఇక్కడ కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ వార్డు జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్న ఉడుగుల ఉషారాణి టికెట్ ఆశించారు. కానీ.. సామాజిక వర్గాల కోణంలో కాంగ్రెస్ హైకమాండ్ నిరటి రజిని బీ ఫాం ఇచ్చారు. దీంతో వార్డుకు సంబంధం లేనివాళ్లకు కాంగ్రెస్ బీఫాం ఇచ్చారంటూ ఉషారాణి వర్గీయులు గుర్రు మీదున్నారు. ఈ క్రమంలో ఆమె స్థానిక నాయకులతో సమాలోచన చేసి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో దిగారు. వార్డు అంతా కలియ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

## 29వ వార్డులో పంతులు రామేశ్వరి..



29వ వార్డులో మారుకుకుల శ్రీనివాసులు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉండగా.. బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్ సతీమణి మౌనిక బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉన్నారు. ఇక్కడ మొదట బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అనుచరుడు, మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ కు టికెట్ దాదాపు ఖారారు అయినట్లు వార్తలు వచ్చినా.. ఎమ్మెల్యే పల్లా అనుచరుడిగా పేరున్న దయాకర్ సతీమణికి చివరి నిమిషంలో బీఫాం ఇచ్చారు. కానీ.. బీఆర్ఎస్ నుంచి గతంలో పోటీ చేసి ఓటమి పాలైన పంతులు ప్రభాకర్ రావు సతీమణి రామేశ్వరి బీఆర్ఎస్ రెబెల్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

## జనగామలో పులి సంచారం

# కేవలం వదంతులే..

**సీఐ సత్యనారాయణరెడ్డి**



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని ప్రెస్టన్ గ్రౌండ్ పరిసరాలు, ఇతర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తోందంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలను నమ్మవద్దని జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. పులికి సంబంధించినవిగా ప్రచారంలో ఉన్న పాత వీడియోలు, ఫొటోలను సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురిచేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసే వారిపై లేదా ఫార్వర్డ్ చేసే వ్యక్తులపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

### అప్రమత్తంగా ఉండండి

ఏవైనా వన్యప్రాణుల కదలికల గురించి అనుమానం ఉంటే సొంతంగా ప్రచారాలు చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు. అధికారికంగా అటవీ శాఖ లేదా పోలీస్ శాఖ నుంచి ప్రకటన వచ్చే వరకు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నమ్మ వద్దని సీఐ తెలిపారు.



## ఘనంగా తెలంగాణ సామాజిక

# న్యాయ దినోత్సవం

- **జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రతిజ్ఞ చేసిన అధికారులు**
- **సామాజిక న్యాయం, సమానత్వం, సమ్మిళిత అభివృద్ధే లక్ష్యం**

**జనగామ, మన చౌరాస్తా :** అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వం తో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్.నరసింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేయించారు. సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు, అసమానతలు, వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలు



అందరికి అందాలని, బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని, సామజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఈ అంశంపై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ లో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమర్, బెన్ షాలోమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు.



# బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

- **వరంగల్ ఎంపీ కావ్య**

**హనుకొండ, మన చౌరాస్తా :** బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కనకదుర్గ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్‌జీవో సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని ఎంపీ కావ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరకమానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో షేర్ ఎన్‌జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ సిరీష, వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వాసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటేయాలి

- **జనగామ ఎమ్మెల్యే పల్లా**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణ పరిధిలోని 24, 25, 26, 27వ మున్సిపల్ వార్డుల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు.పట్టణ అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ ఎన్నికలకు సంబంధించి పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది అభ్యర్థులను ఫైనల్ చేశారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా హుస్నాబాద్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను 20 వార్డుల్లో గెలిపించాలని ఆయన హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. అన్ని సీట్లు గెలిస్తే మరింత ఉత్సాహంతో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. శాతవాహన యూనివర్సిటీకి అనుబంధంగా ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీని 35 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని, 250 పడకల ఆసుపత్రి, ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. హుస్నాబాద్ పట్టణంలో ఫోర్ లైన్ రోడ్డు, కరీంనగర్-హుస్నాబాద్ ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎల్లమ్మ చెరువు కాలువల అభివృద్ధికి రూ.2.70 కోట్లు, కొత్త చెరువులో మత్తడి కాలువల అభివృద్ధికి రూ.8.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పల్లె చెరువు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఆర్టీఏ కార్యాలయ టెండర్ ప్రక్రియ పూర్తైందన్నారు. మోడల్ స్కూల్ పక్కన రూ.2 కోట్లతో చిల్డ్రన్ గేమ్స్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని, దేవతల బావి, వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తున్నామని తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు చేయడంతో పాటు భైరవ స్వామి గుడి, మహా సముద్రం గండి, ట్రెక్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెట్విన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని, పట్టణంలో ఆటలకు సంబంధించిన విగ్రహాలు, యోగా వేదికలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇటీవల భారీ వర్షాలతో ఏర్పడిన నీటిముంపు సమస్యను దృష్టిలో ఉంచుకొని మార్కెట్ యార్డు నీటిని తరలించేందుకు రూ.8 కోట్లతో ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. అభ్యర్థులను సర్వే ఆధారంగా ప్రకటించామని, ఎవరికీ అసంతృప్తి లేదని, నామినేషన్ వేసినవారు కూడా ఉపసంహరించుకున్నారని స్పష్టం చేశారు. గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని విమర్శిస్తూ, తమ ప్రభుత్వం పట్టణంలోనే 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్-అక్కన్నపేట-రామవరం రోడ్ల అభివృద్ధి జరుగుతోందని, కోహెడలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. కోతుల వల్ల రైతులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, హుస్నాబాద్ మున్సిపాలిటీని గెలిపిస్తే రింగ్ రోడ్డు, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్, వెజిటేబుల్ మార్కెట్, ఫిషరీస్ మార్కెట్ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గౌరవం పెంచుతున్నామని మంత్రి పేర్కొన్నారు.



# రేనా సహస్ర వరలక్ష్మికి సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** విద్యే భవిష్యత్తుకు పునాది అన్న నినాదానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది మడికొండలోని రామన్ హైస్కూల్ విద్యార్థిని రేనా సహస్ర వరలక్ష్మి. సుచీర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డును జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంతో ఆమె సొంతం చేసుకుని పాఠశాలకు, గ్రామానికి అరుదైన గుర్తింపును తీసుకొచ్చింది. సుచీర్ ఇండియా ఇన్ఫ్రాటర్ ప్రైవేట్ లిమిటెడ్ సేవా విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఏటా దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులను అందజేస్తోంది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభ పరీక్షలు, మేధస్సు, విజ్ఞాన సామర్థ్యాన్ని పరీక్షించే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మడికొండ రామన్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న, ఎర్రబెల్లి గ్రామానికి చెందిన రేనా సహస్ర వరలక్ష్మి అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. క్రమశిక్షణ, కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం ఫలితంగా ఆమె ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికైంది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం ఘనంగా నిర్వహించిన 33వ సుచీర్ ఇండియా వార్షికోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్, నటుడు శివాజీ రాజా చేతుల మీదుగా సహస్ర వరలక్ష్మి ఈ అవార్డును స్వీకరించింది. వేదికపై ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ ప్రముఖులు విద్యార్థులు నిరంతరం కష్టపడితే జాతీయ స్థాయిలోనూ గుర్తింపు సాధించవచ్చని అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ స్థాయి అవార్డు సాధించడం ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా మారిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి అవార్డులు సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. సహస్ర వరలక్ష్మి ఈ ఘనత సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ విజయం రామన్ హైస్కూల్ విద్యా ప్రమాణాలకు అద్దం పడుతోందని పలువురు పేర్కొన్నారు.

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**జనగామ, మన చౌరాస్తా :** విద్యుత్ అధికారులు తమ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని డివిజనల్ ఇంజనీర్ ఎం.లక్ష్మీనారాయణ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ డి.వేణుగోపాల్ సూచించారు. జనగామ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్స్) సిహెచ్. సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ టౌన్-1 సెక్షన్ సిబ్బందితో పీఈపీ టాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎం.లక్ష్మీనారాయణ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ డి.వేణుగోపాల్ తో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ (టౌన్-1) బి.సౌమ్య, అసిస్టెంట్ ఇంజనీర్ (బచ్చన్నపేట) జి.రాజ్‌కుమార్, సబ్ ఇంజనీర్ ఎం.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిబ్బందిచే విద్యుత్ భద్రత ప్రమాణం చేయించారు,. అనంతరం సిబ్బందికి ఫీడర్ నేమ్ బోర్డులు, లైన్ క్లియర్ బోర్డులు అందజేశారు. అలాగే, విద్యుత్ పనులు ప్రారంభించేముందు LC యాప్ ద్వారా లైన్ క్లియర్ (LC) తప్పనిసరిగా తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ పనుల నిర్వహణలో భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలన్నారు.





# హుస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రచారం

**హుస్నాబాద్, మన చౌరాస్తా:** హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ పాలనలోనే సమగ్ర అభివృద్ధి జరిగిందని, గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఎటువంటి గణనీయమైన అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో పేదల కోసం పారదర్శకంగా 260 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించామని తెలిపారు. అయితే అప్పట్లో ప్రారంభమైన అనేక అసంపూర్తి పనులను ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పూర్తిచేయడంలో విఫలమవుతోందని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వాస్తవం కాదా అని ప్రజలే ఆలోచించాలని కోరారు. అలాగే బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతోందని, ఉచితంగా ఇసుక ఇస్తామని చెబుతూ వాస్తవంగా డబ్బులకే ఇసుక ఇస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికలకు ముందు హామీలతో ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారని, ఎన్నికలు పూర్తయ్యాక మాత్రం పనులను పట్టించుకోరని ఎద్దేవ చేశారు. ప్రజలు గతాన్ని గుర్తు చేసుకొని అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అక్కన్నపేటలో బోర్ మోటార్ ప్రారంభం

**అక్కన్నపేట, మన చౌరాస్తా:** అక్కన్నపేట మండలం మైసమ్మ వాగు గ్రామ పంచాయతీ పరిధిలో బోర్ మోటార్ పైప్‌లైన్‌కు విద్యుత్ కనెక్షన్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులతో పంచ పాండవుల గుట్టకు మరియు ఐకేపీ సెంటర్‌కు బోర్ మోటార్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డిలకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమార్ తన పార్లమెంటు పరిధిలోని ప్రతి పల్లె, ప్రతి గ్రామంలో ఎంపీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ మారుమూల గ్రామాలను కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సదుద్దేశంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు హుస్నాబాద్ ప్రాంత ప్రజల పక్షాన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మున్సిపల్ ఎలక్షన్ ప్రభారీ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కోకన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్, మాజీ సర్పంచ్ సందవేనా కుమార్, గ్రామ ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మడక రవి కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, సాంకె సంతోష్, మేకల బాపూరావు, వంగపల్లి సాగర్, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ వసతి కల్పించడంతో హర్షం వ్యక్తం చేస్తూ, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**